నమస్తే తెలంగాణ నిపుణ Guide to Excellence
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
I పోటీపరీక్షల ప్రత్యేకం
ఆదివారం 22 అక్టోబర్ 2023
నిపుణ
నమస్తే తెలంగాణ
Telangana Today

# వంద దాటి.. ఘనత చాటి

19th Asian Games Hangzhou 2022

## ఆసియా క్రీడలు-2023

**ఆసియా గేమ్స్‌ను ఆసియాడ్ క్రీడలు అని కూడా అంటారు. ఒలింపిక్స్ తర్వాత అతి పెద్ద బహుళ క్రీడా ఈవెంట్‌గా ఆసియా గేమ్స్‌ను పరిగణిస్తారు. ఈ క్రీడలు ప్రతి నాలుగేళ్లకు ఒకసారి నిర్వహిస్తారు. ఆసియా ఖండానికి సంబంధించిన దేశాలు మాత్రమే పాల్గొంటాయి. ప్రారంభంలో ఈ క్రీడలను ఆసియా క్రీడల సమాఖ్య నిర్వహించేది. ప్రస్తుతం ఈ క్రీడలను ఒలింపిక్ కౌన్సిల్ ఆఫ్ ఆసియా నిర్వహిస్తుంది.**




- 2022లో జరగాల్సిన '19వ ఆసియా క్రీడలు' కొవిడ్ కారణంగా ఒక ఏడాది ఆలస్యంగా జరుగుతున్నందున వీటిని 'ఆసియా క్రీడలు 2022' గానే పరిగణిస్తున్నారు. ఆసియా క్రీడలకు ఇప్పటి వరకు తొమ్మిది దేశాలు మాత్రమే అతిథ్యం ఇచ్చాయి. 1974 వరకు పాల్గొన్న ఇజ్రాయెల్ ఆ తర్వాత పాల్గొనలేదు.
- ఒలింపిక్స్ తర్వాత ఎంతో ప్రాచుర్యం ఉన్న ఈ క్రీడలు చైనాలోని జెజియాంగ్ ప్రావిన్స్‌లోని హాంగ్జౌ నగరంలో సెప్టెంబర్ 23 నుంచి అక్టోబర్ 8 వరకు 16 రోజుల పాటు నిర్వహించారు. కృత్రిమ మేధ, 3డీ సాంకేతికత, గ్రాఫిక్ మాయాజాలంతో చూపు తిప్పుకోలేని విధంగా నిర్వహించిన ప్రారంభ వేడుకలు ఆకట్టుకున్నాయి.
- 1990, 2010లో చైనా నిర్వహించిన ఆసియా క్రీడల జ్ఞాపకాలను గుర్తు చేస్తూ ఈసారి క్రీడలు జరుగుతున్న హాంగ్జౌ సమీపంలోనే మూడు హెరిటేజ్ నగరాల విశేషాలు చెబుతూ 'మెమరీస్ ఆఫ్ జియాంగ్నాన్' పేరుతో మూడు మస్కట్‌లు చెన్ చెన్, కాంగ్ కాంగ్, లియాన్ లియాన్ సందడి చేశాయి.

### 19వ ఆసియా క్రీడల సంక్షిప్త సమాచారం

| అతిథ్య నగరం | హాంగ్జౌ |
|---|---|
| నిర్వహించిన వేదికలు- | డెకింగ్, నింగ్బో, షావోజింగ్, జిన్‌వా, వెంజౌ |
| నిర్వహణ తేదీలు- | సెప్టెంబర్ 23 నుంచి అక్టోబర్ 8(16 రోజులు) |
| క్రీడల ప్రారంభకులు- | చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ |
| పాల్గొన్న దేశాలు- | 45 |
| క్రీడాకారులు- | 12,407 |
| క్రీడలు- | 40 |
| క్రీడాంశాలు- | 481 |
| క్రీడల నినాదం- | హర్ట్ టు హర్ట్ @ ఫ్యూచర్ |
| మస్కట్‌లు- | కాంగ్ కాంగ్, లియాన్ లియాన్, చెన్ చెన్ |
| క్రీడల చిహ్నం- | సర్జింగ్ టైడ్స్ |
| జ్యోతి ప్రజ్వలన- | ఒలింపిక్ పతక విజేతలు యిషివెన్, ఫ్యాన్ జెండాంగ్, వాంగ్ |
| ఆసియా ఒలింపిక్ మండలి తాత్కాలిక అధ్యక్షులు- | రణధీర్ సింగ్ |

- ఈసారి 'వంద దాటాలి' అనే నినాదంతో ఆసియా క్రీడల్లో చైనా గడ్డపై అడుగుపెట్టిన భారత్ అనుకున్న ఆశయం నెరవేరింది.
- కరోనా వైరస్ విజృంభణ వల్ల ఏడాది ఆలస్యంగా జరిగినా ఆకాశమే హద్దుగా ఇండియా చెలరేగి 72 ఏళ్ల ఆసియా క్రీడల చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగినట్లుగా మునుపెన్నడూ లేని రీతిలో ఈసారి 107 పతకాలు సాధించి నాలుగో స్థానంలో నిలిచింది. 1951లో మొదటి ఆసియా క్రీడల ఆతిథ్య దేశంగా రెండో ర్యాంకు పొందిన దరిమిలా ఇండియా 1962 నాటికి జకార్తా క్రీడోత్సవంలో మూడో స్థానం దక్కించుకుంది. 2018 క్రీడోత్సవాల్లో 8వ స్థానం ప్రస్తుతం 4వ స్థానంలో నిలిచింది.

**2022 ఆసియా క్రీడల్లో ప్రవేశపెట్టిన క్రీడలు**
తొలిసారి ఈ-స్పోర్ట్స్, బ్రేక్ డ్యాన్సింగ్ చేర్చారు.
2010, 2014 తర్వాత మళ్లీ క్రికెట్‌ను చేర్చారు.
2018 విరామం తర్వాత చెస్, గో, జియాంగ్ క్వీ తిరిగి వచ్చాయి.

- **ప్రారంభ వేడుకల్లో భారత పతాకధారులు :** హర్మన్ ప్రీత్ సింగ్ (క్రికెట్ జట్టు సారథి), లవ్లీనా బోర్గొ హైన్ (స్టార్ బాక్సర్)
- కవాతులో పాల్గొన్న మొదటి దేశం- అఫ్గానిస్థాన్ (చివరిలో చైనా క్రీడాకారులు వచ్చారు)
- **భారత్‌కు తొలి పతకం:** భారత్‌కు తొలి పతకం రోయింగ్‌లో వచ్చింది. లైట్ వెయిట్ పురుషుల డబుల్ స్కల్స్ విభాగంలో అర్జున్ లాల్ (రాజస్థాన్), అర్వింద్ సింగ్ (ఉత్తరప్రదేశ్) రజతంతో ఖాతా తెరిచారు. భారత రోయింగ్ జట్టు కోచ్- ఇస్మాయిల్ బేగ్

**భారత్ సాధించిన స్వర్ణాల వివరాలు**

**భారత్‌కు తొలి స్వర్ణం:** 10 మీ.ఎయిర్ రైఫిల్ 1893.7 స్కోర్ చేసి స్వర్ణం సాధించారు. రుద్రాంక్ష, ఐశ్వరీ ప్రతాప్, దివ్యాంశ్ సింగ్.

**మహిళల 25 మీ పిస్టల్ ర్యాపిడ్ విభాగం:** ఇషా సింగ్ 25 మీటర్ల పిస్టల్‌లో టీమ్ మను బాకర్, రిథమ్ సంగ్వాన్‌తో కలిసి ఇషా అగ్రస్థానంలో నిలిచింది. మొత్తం స్కోర్ 1759. ద్వితీయ, తృతీయ స్థానాల్లో చైనా, దక్షిణ కొరియాలకు రజత, కాంస్యాలు దక్కాయి.

**మహిళల 50 మీ. రైఫిల్ 3 పొజిషన్స్ :** యువ షూటర్ సమ్రా సిఫ్ట్ కౌర్ మహిళల 50 మీ. రైఫిల్ 3 పొజిషన్స్‌లో ప్రపంచ రికార్డు సొంతం చేసుకుంది. ఈ విభాగంలో పసిడి నెగ్గిన తొలి భారత షూటర్ ఈమె.

**50మీ. రైఫిల్ త్రీ పొజిషన్ టీం :** ఐశ్వరీ ప్రతాప్ సింగ్ తోమర్, స్వప్నిల్ కుసాలే, అఖిల్ షెరాన్‌లతో కూడిన జట్టు 1769 పాయింట్లు సాధించి కొత్త ప్రపంచ రికార్డు సృష్టించి స్వర్ణాన్ని సాధించినది. చైనా రజతంతో సరిపెట్టుకుంది.

**10 మీ. ఎయిర్ పిస్టల్ టీమ్ :** భారత యువ షూటర్లు సరబ్ జోత్ సింగ్, అర్జున్ సింగ్, శివనర్వాల త్రయం 1734 పాయింట్లతో స్వర్ణం సాధించారు.

**మహిళల 10 మీ. ఎయిర్ పిస్టల్ వ్యక్తిగత విభాగం:** యువ షూటర్ పాలక్ గులియా 10 మీ. ఎయిర్ పిస్టల్ వ్యక్తిగత విభాగంలో 242.1 పాయింట్లు సాధించి పసిడి పతకం గెలుచుకుంది. హైదరాబాద్ యువ షూటర్ ఇషాసింగ్ రజతాన్ని సాధించినది.

**పురుషుల ట్రాప్ టీమ్ విభాగం :** హైదరాబాద్ షూటర్ కైనన్ చెనాయ్, పృథ్వీరాజ్ తొండమాన్, జొరావర్ సింగ్ సంధూలతో కూడిన త్రయం స్వర్ణం సాధించింది.

**3000 మీ. స్టీపుల్ చేజ్ :** 3000 మీ. స్టీపుల్ చేజ్‌లో అవినాష్ సాబ్లే స్వర్ణాన్ని సాధించాడు. తొలిసారి ఆసియన్ క్రీడల చరిత్రలో ఛాంపియన్‌గా అవతరించాడు. (8 నిమిషాల 19.50 సెకన్లలో గమ్యాన్ని చేరి పతకాన్ని సాధించాడు).

**షాట్‌పుట్:** పురుషుల షాట్‌పుట్‌లో తజిందర్ పాల్ సింగ్ తూర్ స్వర్ణ పతకాన్ని నిలబెట్టుకున్నాడు. ఈయన 20.36మీ. విసిరి రెండోసారి ఆసియా క్రీడల ఛాంపియన్‌గా అవతరించాడు.

**మహిళల 5000 మీ పరుగు :** పారుల్ చౌదరి పసిడి పతకాన్ని సాధించింది.

**పురుషుల 4×400 రిలే :** డిఫెండింగ్ ఛాంపియన్ భారత పురుషుల జట్టు వరుసగా రెండో పసిడి సాధించింది. ఈ జట్టులో మహ్మద్ అజ్మల్, రాజేష్, రమేష్‌ల బృందం 3:01.58 సెకన్లలో స్వర్ణాన్ని సాధించింది.

**పురుషుల జావెలిన్ త్రో :** నీరజ్ చోప్రా స్వర్ణం (88.8మీ) సాధించగా, కిశోర్ కుమార్ (ఒడిశా) 87.54మీ రజతం సాధించారు. నీరజ్ చోప్రా వరుసగా రెండోసారి స్వర్ణం సాధించారు.

**పతకాల పట్టిక**

| స్థానం | దేశం | స్వర్ణాలు | రజతం | కాంస్యం | మొత్తం |
|---|---|---|---|---|---|
| 1 | చైనా | 200 | 111 | 71 | 382 |
| 2. | జపాన్ | 51 | 66 | 69 | 186 |
| 3. | దక్షిణ కొరియా | 42 | 59 | 89 | 190 |
| 4. | భారత్ | 28 | 38 | 41 | 107 |
| 5. | ఉజ్బెకిస్థాన్ | 22 | 18 | 31 | 71 |

**మహిళల జావెలిన్ త్రో :** అన్నూరాణి జావెలిన్ త్రోలో 62.92 మీ విసిరి స్వర్ణం సాధించింది.

**ఆర్చరీ కాంపౌండ్ మిక్స్‌డ్ టీమ్ :** ఓజాస్ ప్రవీణ్‌తో కలిసి తెలుగు అమ్మాయి జ్యోతి సురేఖ స్వర్ణం సాధించింది. ఈ జట్టు రెండో సీడ్ చెవాన్ జేహూన్ (దక్షిణ కొరియా)లను ఓడించి రజతానికి పరిమితం చేశారు.

- ఆసియా క్రీడల్లో జ్యోతి సురేఖ 2014లో కాంస్యం, 2018లో రజతం ఇప్పుడు స్వర్ణం గెలుచుకుంది.

**ఆర్చరీ కాంపౌండ్ మహిళల టీమ్ :** జ్యోతి సురేఖ, అదితి స్వామి, పర్ణీత్‌కౌర్‌లతో కూడిన బృందం 230-229 తేడాతో చైనీస్ తైపీని ఓడించి స్వర్ణాన్ని కైవసం చేసుకుంది.

**ఆర్చరీ కాంపౌండ్ పురుషుల టీమ్ :** ఓజాస్ ప్రవీణ్, అభిషేక్ వర్మ, ప్రథమేష్‌లతో కూడిన జట్టు 235-230 తో దక్షిణ కొరియాను ఓడించి స్వర్ణాన్ని గెలుచుకుంది.

**మహిళల కాంపౌండ్ వ్యక్తిగత ఆర్చరీ :** టాప్ సీడ్ జ్యోతి సురేఖ 149-145 తేడాతో రెండో సీడ్ చేవాన్ (దక్షిణ కొరియా) పై నెగ్గి స్వర్ణాన్ని కైవసం చేసుకుంది. ఇదే క్రీడల్లో వెన్నం జ్యోతి సురేఖ మిక్స్‌డ్, మహిళల టీమ్ బంగారు పతకాలను కూడా గెలిచి హ్యాట్రిక్ సాధించింది.

**పురుషుల కాంపౌండ్ వ్యక్తిగత ఆర్చరీ**
ప్రపంచ ఛాంపియన్ ఓజాస్ ప్రవీణ్ డియోతలే 149-147తో సీనియర్ అభిషేక్ వర్మను ఓడించి స్వర్ణాన్ని సాధించాడు. పురుషుల టీమ్, మిక్స్‌డ్‌లో స్వర్ణాలు గెలిచిన ఓజాస్‌కు ఇది మూడో స్వర్ణం. ఈసారి మూడు స్వర్ణాలతో హ్యాట్రిక్ సాధించి ఆసియా క్రీడల్లో అత్యుత్తమ ప్రదర్శన చేశాడు.

- కాంపౌండ్‌లో 5 స్వర్ణాలు, రజతం, కాంస్యం దక్కాయి. రికర్వ్‌లో రెండు పతకాలు వచ్చాయి. 2018 ఆసియా క్రీడల్లో ఆర్చరీలో భారత్ రెండు రజతాలు మాత్రమే సాధించింది.

**పురుషుల కబడ్డీ :** డిఫెండింగ్ ఛాంపియన్ ఇరాన్‌ను 33-29 తేడాతో ఓడించి పురుషుల కబడ్డీ విభాగంలో 8వ సారి భారత్ స్వర్ణాన్ని గెలుచుకుంది. 1990లో ఆసియా క్రీడల్లో ప్రవేశపెట్టిన తర్వాత వరుసగా ఏడు సార్లు స్వర్ణాన్ని సాధించిన భారత్ కబడ్డీ జట్టు 2018లో ఇరాన్ చేతిలో సెమీస్‌లో ఓడి కాంస్యంతో సరిపెట్టుకుంది. భారత్ కెప్టెన్ పవన్ సెహ్రావత్.

**మహిళల కబడ్డీ :** మహిళల జట్టు చైనీస్ తైపీని 26-25తో ఓడించి మూడోసారి పసిడి సాధించింది. ఈ విజయంతో ఆసియా క్రీడల్లో భారత పతకాల సంఖ్య 100కు చేరుకుంది. కబడ్డీలో 2010, 2014లో స్వర్ణాలు, 2018లో రజతాన్ని మహిళల జట్టు గెలుచుకుంది.

**పురుషుల క్రికెట్ :** టాప్ సీడ్ ఆధారంగా భారత్ విజేతగా నిలిచి స్వర్ణం గెలుచుకుంది. ఈ జట్టులో హైదరాబాద్ క్రికెటర్ తిలక్ వర్మ సభ్యుడిగా ఉన్నాడు. రజతం విజేత అఫ్గానిస్థాన్.

**ఈక్వేస్ట్రియన్ :** 41 ఏళ్ల తర్వాత ఈక్వేస్ట్రియన్‌లో భారత్‌కు స్వర్ణం లభించింది. సుదీప్తి హజేలా, దివ్యకృతి సింగ్, విపుల్ హృదయ్, అనూష అగర్వాల్‌తో కూడిన బృందం డ్రెసెజ్ విభాగంలో పసిడి సాధించింది.

**బ్యాడ్మింటన్ డబుల్స్:** సాత్విక్ సాయిరాజ్, చిరాగ్‌శెట్టి జోడి చో సోగ్యూ-కిమ్ వాన్ హో దక్షిణ కొరియా జట్టును ఓడించి స్వర్ణాన్ని గెలుచుకుంది. 1982 (లెరోయ్ ప్రదీప్ కాంస్యం) తర్వాత పురుషుల డబుల్స్‌లో భారత్‌కు దక్కిన తొలి ఆసియా క్రీడల పతకమిదే. 2018 ఆసియా క్రీడల్లో ఓ రజతం, కాంస్యం గెలుచుకుంది.

- 1982 ఢిల్లీ ఆసియా క్రీడల్లో దిగ్గజ ఆటగాడు సయ్యద్ మోదీ కాంస్యం సాధించిన తర్వాత 41 ఏళ్లకు భారత్‌కు స్వర్ణ పతకం లభించింది. ఈ ఆసియా క్రీడల చరిత్రలో బ్యాడ్మింటన్‌లో ఓ స్వర్ణం, రజతం, కాంస్యంతో మన షట్లర్లు చరిత్ర తిరగరాశారు.

**స్క్వాష్ టీమ్:** సౌరవ్ ఘోషల్, మహేశ్ మంగోనకర్, హరీందర్‌పాల్ సంధూ, అభయ్‌సింగ్‌లతో కూడిన జట్టు పాకిస్థాన్ జట్టుపై విజయం నమోదు చేసింది.

అనంతారపు కృష్ణయ్య,
డైరెక్టర్,
శ్రీసాయి కోచింగ్ సెంటర్,
కోదాడ,
9948750605

